జనం కోసం - మన అక్షరం

# అక్షర వెలుగు

TELTEL02057

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక

E-Paper on click

సోమ వారం
11.04.2022

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్
సంపుటి - 01, సంచిక-48
పేజీలు - 4 వెల రూ. 5

aksharavelugudaily@gmail.com

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak


## భద్రాద్రిలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

- అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణం
- పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి
- టిటిడి తరపురు ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి హాజరు
- రెండేళ్ల తరవాత భక్తులతో కళకళలాడిన మిథిలా మండపం



**భద్రాచలం, ఏప్రిల్ 10 (అక్షర వెలుగు):** భద్రాద్రిలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. రామనామ స్మరణతో భద్రాద్రి మారుమోగింది. దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాద్రిలోని సీతారామ చంద్రస్వామి దివ్యక్షేత్రంలో సాగుతున్న... తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన సీతారామ కల్యాణం కనులపండువగా సాగింది. కొవిడ్ ప్రభావంతో రెండేళ్లు సాదాసీదాగా జరిగిన కల్యా ణాన్ని కనులారా వీక్షించి భక్తులు పునీతుల య్యారు. మిథిలా మైదానంలో సుందరంగా ముస్తాబైన మండపానికి వేదమంత్రోచ్ఛరణ నడమ దేవతామూర్తులను ఊరేగింపుగా తీసుకొచ్చారు. సంప్రదాయం ప్రకారం ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, సత్యవతి రాథోడ్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్లు స్వామివారికి ల

మిగతా 2వ

## నేడే ఏపి కేబినేట్ విస్తరణ

- జాబితా విడుదల చేసి సిఎంవో
- సిఎం జగన్‌తో మరోమారు సజ్జల భేటీ
- దాదాపుగా మంత్రుల పేర్లు ఖరారు
- పాతమంత్రుల్లో ఏడుగురికి తిరిగి ఛాన్స్
- గవర్నర్‌కు మంత్రుల జాబితా



**విజయవాడ, ఏప్రిల్ 10 (అక్షర వెలుగు):** ఎపిలో కొత్త కేబినేట్ నేడు కొలువుదీరనుంది. ఇందుకు అనుగుణంగా జోరుగా ఏర్పాట్లు చేపట్టారు. సోమవారం ఉదయం 11.31 గంటలకు సచివాలయంలోని రెండో బ్లాకుకు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. జీఏడీ ప్రొటోకాల్ అధికారులు ఆహ్వానితులకు పాసులనూ సిద్ధం చేశారు. సీటింగ్ ఏర్పాట్లతో సహా ..ఇతర ఏర్పాట్లను ఘనంగా చేస్తున్నారు. ఇకపోతే నూతన మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణ దాదాపు ఓ కొలిక్కి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ కొత్త కేబినెట్ ఖరారైంది. 25 మందితో కొత్త మంత్రివర్గ జాబితా విడుదలైంది. కేబినెట్ కూర్పులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమ

మిగతా 2వ

## కెసిఆర్ స్వగ్రామం చింతమడకలో శ్రీరామనవమి సందడి

ఆలయంలో శాస్త్రోక్తంగా పట్టాభిరాముల ఆలసయ ప్రతిష్ఠ • కల్యాణోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి హరీష్ రావు



**సిద్ధిపేట, ఏప్రిల్ 10 (అక్షర వెలుగు):** సీఎం కేసీఆర్ స్వగ్రామం సిద్దిపేట జిల్లా చింతమడకలో పట్టాభిరాముడు కొలువుదీరాడు. శ్రీరామనవమి సందడి చింతమడకలో వారం రోజుల ముందునుంచే మొదలైంది. పట్టాభిరాముల ఆలయ ప్రతిష్ఠ ఉత్సవం, కలశ స్థాపన కార్యక్రమాలు వేద పండితుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా జరిగాయి. శ్రీరామ నవమి రోజు పురస్కరించుకుని ఆదివారం వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు విగ్రహా ప్రతిష్ఠ ఉత్సవం, శిఖర సంప్రోక్షణ, కల్యాణోత్సవంలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రికి మహిళలు మంగళహారతులు, కుంకుమ తిలకం దిద్దగా, గ్రామస్తులు శ్రీరామ భజనలతో కూడిన ఆధ్యాత్మికతతో వాతావరణంలో సాదరంగా ఆహ్వానించారు. ఈ మేరకు పట్టాభిరాముల కళ్యాణోత్సవ సందర్భంగా పట్టువస్త్రాలను నెత్తిన పెట్టుకొని ఆలయ ప్రదక్షిణలు చేసి

మిగతా 2వ



పాతబస్తీ సభతో సత్తా చాటినం....

## రెండో విడత పాదయాత్రతో చరిత్ర శృష్టిద్దాం

- కల్వకుంట్ల పాలనను అంతం చేయడమే పాదయాత్ర లక్ష్యం
- రాజ్యాంగాన్ని తిరగరాయాలంటూ అంబేద్కర్‌ను అవమానించిన కేసీఆర్
- అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన జయంతి రోజునే రెండో విడత పాదయాత్ర
- తెలంగాణ ఉద్యమకారులు బీజేపీలో చేరేందుకు ఉత్సాహం
- పాదయాత్ర అసెంబ్లీ సమన్వయకర్తల సమావేశంలో
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు



మిగతా 2వ

## సామాజిక విప్లవానికి ఆద్యుడు జ్యోతిబా పూలే

- సంఘసంస్కర్తగా అనేక విప్తవాత్మక పనులు
- మహిళా విద్య, బాలికా విద్య, వితంతు వివాహాలకు ప్రోత్సాహం
- ఆధిపత్య బ్రాహ్మణీకంపై నిర్మాణాత్మక పోరాటం

అక్షర వెలుగు పాఠకులకు ప్రత్యేక కథనం



**ముంబై, ఏప్రిల్ 10 (అక్షర వెలుగు):** మహాత్మా జ్యోతిరావు గోవిందరావు పూలే గొప్ప సామాజిక విప్లవకారుడు. అతను అంబేద్కర్, గాంధీల కన్నా ముందే సామాజిక విప్లవానికి శ్రీకారం చుట్టాడు. నవభారత నిర్మాణానికి, అసమానతలు, వివక్ష రహితమైన సమాజానికి నాంది పలికిన మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప తొలి సామాజిక విప్లవకారుడు. ఆయన జయంతిని దేశవ్యాపంగా నేడు ఘనంగా జరుపుకోనున్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్నది. జ్యోతిరావు పూర్వీకులు మహారాష్ట్ర సతారా జిల్లా ఖాతావ్ తాలూకా కట్గూన్ గ్రామానికి చెందిన మాలి కులస్తులు. గోవింద్, చిమనాబాయి దంపతులకు జ్యోతిరావు లో ఎప్రిల్ 11న జన్మించారు. 171సంవత్సరాల క్రితం వర్ణ, కుల, లింగ వ్యవస్థ పునాదుల మూలాలను శాస్త్రీయంగా విశ్లేషించి, వాటి మర్మాన్ని బట్టబయలు చేసి ప్రజలను చైతన్య పరిచిన క్రాంతి దార్శనికుడు మహాత్మ జ్యోతిరావు పూలే.

మిగతా 2వ

## నెరవేరనున్న రోజా, అంబటిల కల

- కొడాలి నానికి కీలక పదవి దక్కే ఛాన్స్
- బాలినేనికి సజ్జల బుజ్జగింపు

**విజయవాడ, ఏప్రిల్ 10 (అక్షర వెలుగు):** ఎప్పటినుంచో మంత్రిపదవి ఆశిస్తున్న రోజా, అంబటి రాంబాబుల కల నెరవేర నుంది. అలాగే కొట్టు సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వర రావులు కూడా మంత్రులవుతున్నారు. ఈ

మిగతా 2వ

## సామాన్యుడి చేతికి అధికారమే మా లక్ష్యం

- 14 నుంచి మహాపాదయాత్ర
- వాల్ పోస్టర్ ఆవిష్కరించిన అమ్‌ఆద్మీపార్టీ



సౌత్ ఇండియా ఇంచార్జి సోమ్ నాధ్ భారతి, ఇంద్రాశోభన్

**హైదరాబాద్, ఏప్రిల్ 10 (అక్షర వెలుగు):** సామాన్యుడి చేతికి అధికారం అందించడమే ఆమ్ ఆద్మీ పార్టీ అంతిమ లక్ష్యమని ఆ పార్టీ సౌత్ ఇండియా ఇంచార్జి సోమ్ నాధ్ భార్తి అన్నారు. కేజ్రీవాల్ ప్రభుత్వ విధానాల పట్ల దేశ ప్రజలు ఆకర్షితులు అవుతున్నారని చెప్పారు. ఒకరోజు పర్యటనలో భాగంగా హైదరాబాద్‌కు వచ్చిన

మిగతా 2వ

## కేంద్రంపై టిఆర్ఎస్ దండయాత్ర

- ధాన్యం కొనుగోళ్లపై నిలదీసే యత్నం
- దేశవ్యాప్తంగా ఒకే ధాన్యం సేకరణ విధానానికి డిమాండ్
- తెలంగాణ భవన్ వేదికగా సిఎం కెసిఆర్ గర్జన
- ఏర్పాట్లను పరిశీలించిన కవిత, వినోద్ తదితరులు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (అక్షర వెలుగు):** ధాన్యం కొనుగోళ్లపై కేంద్రంపై ఒత్తిడి తెచ్చే క్రమంలో ఢిల్లీ వేదికగా సోమవారం టిఆర్ఎస్ ధర్నాకు దగబోతున్నది. తెలంగణ భవన్ ప్రాంగణంలో ఇప్పటికే వేదిక ఏర్పటు చేశారు. మంత్రులు, ఎంపిలు ఇందులో పాల్గొంటారు. సిఎం కెసిఆర్ స్వయంగా పాల్గొంటారు. సిఎం కెసిఆర్ ఇప్పటికే ఢిల్లీలోనే మకాం వేశారు. ఎంపిలంతా ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. ధాన్యం సేకరణపై దేశంలో ఒకే విధానం ఉండాలని టిఆర్ఎస్ డిమాండ్ చేస్తున్నది. నేటి ధర్నాలో సిఎం కెసిఆర్ ఇదే నినాదాన్ని ఎలుగెత్తనున్నారు. కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి ధాన్యం కొనిపించేందుకు గులాబీ దండు హస్తినకు కదిలింది. సోమవారం ఢిల్లీలోని తెలంగాణభవన్ వేదికగా నిర్వహించనున్న దీక్షకు టీఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్తున్నాయి. ఇప్పటికే టీఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున ఢిల్లీకి చేరుకొన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకుల కోసం తెలంగాణ భవన్‌తోపాటు చుట్టుపక్కల హోటళ్లలో వసతి ఏర్పాట్లుచేశారు. ధర్నాలో పాల్గొనేవారందరికీ తెలంగాణ భవన్‌లో భోజన వసతి కల్పిస్తున్నారు. దీక్ష నిర్వహణ కమిటీ సభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీలు కే కేశవరావు, నామా నాగేశ్వర్‌రావు, రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, గోపీనాథ్, ఎమ్మెల్సీ ప్రభాకర్ తదితరులు దీక్షా వేదిక ఏర్పాటు పనులను పరిశీలించారు. దీక్షలో పాల్గొనేవారికి ఏ ఇబ్బందీ రాకుండా చర్యలు తీసుకున్నారు. ఢిల్లీలో ఎక్కడ చూసినా టీఆర్ఎస్ దీక్షపైనే చర్చ కనిపిస్తున్నది. నగరం ప్రధాన కూడళ్లలో దీక్షకు సంబంధించి పెద్ద ఎత్తున పోస్టర్లు, ఫ్లెక్సీలు వెలిశాయి. హిందీ, ఇంగ్లిష్‌లో 'టీఆర్ఎస్ డిమాండ్లు, ఒక దేశం ఒకే ధాన్యం సేకరణ విధానం

మిగతా 2వ

## పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ క్లీన్‌బౌల్డ్

- అవిశ్వాసంతో దిగిన తొలి ప్రధానిగా రికార్డు
- నేడు ప్రధానిగా షెహబాబ్ షరీఫ్ ఎంపికయ్యే ఛాన్స్



**ఇస్లామాబాద్, ఏప్రిల్ 10 (అక్షర వెలుగు):** పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ క్లీన్ బౌల్డ్ అయ్యారు. ఆయనకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు.. జాతీయ అసెంబ్లీ అనే పిచ్‌పై వేసిన అవిశ్వాస తీర్మానం అనే బంతితో ఔటయ్యారు. దీంతో ఇమ్రాన్ ఖాన్ పెవిలియన్ దారి పట్టక తప్పలేదు. అయితే ప్రత్యర్థి జట్టు పాకిస్తాన్ ముస్లిం లీగ్ నవాజ్ చీఫ్ షెహబాబ్ షరీఫ్ తదుపరి ప్రధానిగా బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఆదివారం తెల్లవారు జామున ప్రధానిగా ఇమ్రాన్ పదవీచ్యుతుడు అయిన తర్వాత... షెహబాజ్ షరీఫ్ తన దేశ

మిగతా 2వ

## కరోనా గ్యాప్ తీసుకుంది.. పూర్తిగా సమిసిపోలేదు

- మరోమారు మెచ్చరించిన మోడీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (అక్షర వెలుగు):** కరోనా విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ మరోమారు ప్రజల్ని హెచ్చరించారు. కరోనా పూర్తిగా నయం అవ్వలేదని, తన రూపాన్ని మార్చుకుంటోందని అన్నారు. కావున ప్రజలందరూ అప్రమత్తంగా వుండాలని ఆయన హెచ్చరించారు. మళ్లీ కొత్త రూపంతో కరోనా ఎప్పుడు విజృంభిస్తో ఎవ్వరికీ తెలియడం లేదని తెలిపారు. ప్రజల మద్దతుతో ఇప్పటికే వ్యాక్సినేషన్ ఓ కొలిక్కి వచ్చిందని తెలిపారు. గుజరాత్‌లోని మా ఉమియా ధామ్ భక్తులనుద్దేశించి మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ? మోదీ పై

మిగతా 2వ

## హైకోర్టు న్యాయవాది వెంకటేశ్వర్లు హత్య

- మూడ్రోజుల క్రితం అదశ్యం...పొలాల్లో శవం గుర్తింపు
- హత్య చేసి పడేసి ఉంటారని పోలీసుల అనుమానం



**కర్నూలు, ఏప్రిల్ 10 (అక్షర వెలుగు):** ఎపి హైకోర్టు న్యాయవాది అనుమానస్పద స్థితిలో మృతి చెందడం కర్నూలు పట్టణంలో కలకలం సృష్టిస్తోంది. జిల్లాకు చెందిన హైకోర్టు లాయర్ వాల్మీకి వెంకటేశ్వర్లు మూడు రోజుల క్రితం తమ్ముని వద్దకు వెళ్లి తిరిగి వస్తూ కనిపించకుండా పోయాడు. మూడురోజులుగా అతడి కుటుంబ సభ్యులు అతడి ఆచూకి కోసం గాలించినా ఫలితం కానరాలేదు. మహానంది పోలీసు స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. కాగా శనివారం కర్నూలు శివారులోని పంట పొలం మృతదేహం ఉందని సమాచారం రావడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. మృతదేహాన్ని గమనించి

మిగతా 2వ

## సంపాదకీయం

### సమాఖ్య వ్యవస్థపై దాడి...రాష్ట్రాల ఆందోళన !

కేంద్ర,రాష్ట్ర సంబంధాలు, సమాఖ్య వ్యవస్థపై జరుగుతున్న దాడి, గవర్నర్ వ్యవస్థ ద్వారా కేంద్రం పెత్తనం చెలాయించేలా చేస్తున్న ప్రయత్నాలపై ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ సాగుతోంది. ప్రాంతీయపార్టీలు ఇవే అంశాలపై ఆందోళన చెందుతున్నాయి. దీనిపై ఉమ్మడిగా పోరాడాలన్నప్రయత్నాలు వ్యక్తం అవుతున్నా సంఘటితం కాలేకపోతున్నాయి. ప్రాంతీయ పార్టీల మధ్య సంఘటితం కావాల్సిన అవసరం ఉంది. కేరళ లోని కన్నూర్లో జరుగుతున్న 23వ సిపిఎం అఖిల భారత మహాసభ సందర్భంగా కూడా ఇవే అంశాలపై చర్చ జరిగింది. ముఖ్యంగా దక్షిణాది సిఎంలు ఏకాభిప్రాయానికి రావాల్సి ఉందన్న అభిప్రాయం కూడా వచ్చింది. నిజానికి గవర్నర్ వ్యవస్థను కాంగ్రెస్ బాగా భ్రష్టు పట్టించింది. దీనిని రద్దు చేయాలన్న అభిప్రాయం ఉంది. రాజకీయపార్టీలు ముందుగా ఈ విషయంలో చర్చచేయాల్సి ఉంది. మన రాజ్యాంగ నిర్మాతలు కేంద్ర, రాష్ట్ర, ఉమ్మడి జాబితాలుగా విభజించారు. పంచాయత్ రాజ్ చట్టం ఆమోదించిన తర్వాత, స్థానిక స్వపరిపాలన సంస్థలకు హక్కులు ఇవ్వబడ్డాయి. వాటికి అధికారాలు కేటాయించబడ్డాయి. గ్రామాలు అభివృద్ధి చెందాలి. గ్రామాల అభివృద్ధితో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. రాష్ట్రాల అభివృద్ధితో దేశం అభివృద్ధి చెందుతుంది. దేశంలోని గ్రామాలు, రాష్ట్రాల అధికారాలను నిర్వీర్యం చేయడానికి కేంద్రం ప్రయత్నిస్తున్నది. ఇది రాజ్యాంగానికి విరుద్ధం. కేంద్రం తరచూ రాజ్యాంగం నిర్ణయించిన అధికార పరిధిని ఉల్లంఘిస్తోంది. కేంద్ర తన పరిధిని విస్తరించే క్రమంలో రాష్ట్రాల అధికారాలను ఆక్రమించాలని చూస్తోంది. ఇది కాంగ్రెస్ హయాంలోనూ జరిగింది. ఇప్పుడు మోడీ హయాంలో నిత్యం జరుగుతోంది. నిజానికి కేంద్ర, రాష్ట్ర సంబంధాలు బలహీనపడ్డాయి. అందుకు కేంద్రంలోని మోడీ సర్కార్ ప్రభుత్వమే కారణమని చెప్ప కోవాలి. రాజ్యాంగాన్ని విస్తరణతో రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారు. జాతీయ విధానాలను తుంగలో తొక్కారు. రాష్ట్రాలన్నీ కలిస్తేనే దేశం అవుతుంది. అలాంటి రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. ప్రతి దానికీ బిచ్చం ఎత్తుకునేలా పరిస్థితి తీసుకుని వచ్చారు. మరోవైపు బిజెపియేతర రాష్ట్రాలపట్ల వివక్ష చూపుతోందని ఆయా రాష్ట్రాల సిఎంలు విమర్శిస్తున్నారు. రాష్ట్రాలు, స్థానిక సంస్థలను లొంగదీసుకునే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం అధికారాలను కేంద్రీకరించే ధోరణిని కలిగి ఉందని వారు ఆరోపిస్తు న్నారు. బిజెపి అధికారంలోకి రాగానే, రాష్ట్రాల హక్కులను పునరుద్దరిస్తారని భావించారు. నీతి ఆయోగ్ ఏర్పాటు సందర్భంలో ప్రధాని మోడీ ఇదే చెప్పారు. కానీ అలా జరగడం లేదు. వాటి హక్కులకు భంగం కలిగించి, వాటి ఆర్థిక హక్కులను హరించే విధంగా జిఎస్టిని అమలు చేసోంది. పన్నుల వసూళ్లను కొల్ల గొట్టారు. పరిహారం ఇస్తామని హామీ ఇచ్చినా పరిహారం ఇవ్వటం లేదు. అరకొర పరిహారం కూడా సకాలంలో ఇవ్వటం లేదు. కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వాలకి రావాల్సిన నిధులు కూడా విడుదల చేయడంలేదు. కీలకమైన అంశాలపై చర్చలు లేకుండా, రాష్ట్రాలతో సంప్రదింపులు చేయకుండానే చట్టాలు చేయడం, నిర్ణయాలు తీసుకోవడం జరుగుతోంది. ఇందుకు ఎల్ఐసి ప్రైవేటీకరణ, విశాఖ ఉక్కు అమ్మకం లాంటివి ఉదాహరణ అని చెప్పుకోవాలి. పార్లమెంటులో చట్టాలను ఎటువంటి చర్చ లేకుండా ఆమోదించుకుంటున్నారు. పార్లమెంటులో ప్రత్యేకమైన, అర్థవంతమైన చర్చలు లేకుండా ముగించేస్తున్నారు. పార్లమెంట్ సభ్యులు లేవనెత్తిన ఏ ప్రశ్నలకు సరైన సమాధానాలు రావడం లేదు. మోడీ ప్రభుత్వం ఎవరికీ జవాబు దారీతనం లేని విధంగా వ్యవహరిస్తోంది. కేంద్ర ప్రభుత్వం మెజారిటీ ఉన్నందున ప్రతి చర్యను నిర్భీతి మాటలంగా అమలు చేస్తున్నది. ఈ చర్యలన్నీ ఒక్కో రాష్ట్రంలో గవర్నర్ కార్యాలయాన్ని ఉపయోగించి అమలు చేయవచ్చని భావిస్తున్నారు. రాష్ట్రంలో ఎన్నికైన మంత్రివర్గం ఉన్నప్పుడు, గవర్నర్ కార్యాలయం ద్వారా రాష్ట్రాన్ని పాలించాలని కోరడం రాజ్యాంగ విరుద్ధం. ప్రతిపక్ష పార్టీలు పాలించే రాష్ట్రాల్లో రాజ్భవన్ ద్వారా సమాంతర ప్రభుత్వాన్ని నడపాలని చూస్తున్నారు. రాజ్యాంగం ఆర్థిక విషయాలలో యూనియన్కు ప్రాధాన్యత ఇచ్చింది. ఉమ్మడి జాబితాలోని విషయాల్లో కూడా రాష్ట్రాల కంటే యూనియన్కే ఎక్కువ పట్టు ఉంది. రాజ్యాంగంలో పేర్కొనబడిన విషయాలపై కేంద్రం నిర్ణయం తీసుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేసి రాష్ట్రపతి పాలనను ఏర్పాటు చేసే అధికారాలను కేంద్రానికి ఇచ్చే ఆర్టికల్ 356 వంటి నిబంధనలు ఉన్నాయి. అందువల్ల, మన సమాఖ్య నిర్మాణం ఏకీకృత పక్షపాతాన్ని కలిగి ఉంది. ఇది రాష్ట్రాలకు తీవ్రమైన పరిమితులను సృష్టించింది. ఇదే సందర్భంలో తాజాగా తమిళనాడు సిఎం సిపిఎం మహాసభల్లో చేసిన వ్యాఖ్యలు ఆలోచించదగ్గవిగా ఉన్నాయి. కేంద్రం మోచేతి నీళ్ల తాగకుండా సమిష్టిగా రాష్ట్రాల హక్కులను కాపాడుకోవలసి ఉంది.కేంద్ర, రాష్ట్ర సంబంధాలను నిర్వీర్యం చేస్తున్న మోడీ సర్కార్పై పోరుకు కలిసి రావలని భావసారూప్యత పార్టీలకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ పిలుపు ఇచ్చారు. రాష్ట్రాల హక్కులపై దాడిని తిప్పికొట్టాలని విజ్ఞప్తి చేశారు. మోడీ హయంలో కేంద్ర, రాష్ట్ర సంబంధాలు విచ్ఛిన్న మయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలపై బిజెపి ప్రభుత్వం కేంద్ర విచారణ సంస్థలను, గవర్నర్లను ప్రయోగించి, బ్లాక్ మెయిలింగ్కు పాల్పడుతున్న దని ధ్వజమెత్తారు. దక్షిణాది రాష్ట్రాల్లో రైల్వే పథకాలకు నిధుల కేటాయింపులు వివక్ష, ఏకపక్షానికి మరొక ఉదాహరణ. అలాంటి చర్యలు జరగకుండా చూసేందుకు, రైల్వే బడ్జెట్ను రద్దు చేశారు. రాష్ట్రాల హక్కులకు ఇబ్బంది కలిగించే ప్రయత్నాలను ఎదుర్కోవడానికి, అధిగమించడానికి, మనం పోరాడటానికి, ప్రతిఘటించడానికి రాష్ట్రాలు సమిష్టితో ముందుకు వెళ్లాలని స్టాలిన్ పిలుపు ఇచ్చారు. ఇందుకు ముందుగా దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఏకం కావాలన్నారు. అయితే తెలంగాణ సిఎం కెసిఆర్ ఇప్పుడు అదే పనిలో ఉన్నారు. దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఏకం కావాలని,ఆపై దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమూహాన్ని ఏర్పాటు చేయాలని, రాష్ట్రాలకు మరిన్ని హక్కులు కల్పించేందుకు రాజ్యాంగాన్ని సవరించాలని కూడా స్టాలిన్ అభిప్రాయపడ్డారు. ఇది జరగాలంటే రాజకీయాల హద్దులు దాటి ఐక్యంగా కలిసి రావాలని కూడా సూచించారు. ప్రస్తుత రాజకీయ వాతావరణం దృష్ట్యా, భావసారూప్యత కలిగిన రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి రావడం, బంధం, ఐక్య ఫ్రంట్ ఏర్పాటు చేయడం చాలా ముఖ్యం. భావసారూప్యత కలిగిన రాజకీయ పార్టీలు కలిస్తేనే విజయం సాధ్యమవుతుంది. ఈ విజయమే ఈ దేశానికి, సామాజిక న్యాయం, సమానత్వం, లౌకికవాద ఆదర్శాలకు భరోసానిస్తుంది. అటువంటి విజయాన్ని సాధించేందుకు ప్రతిపక్షం చర్యలు చొరవ చూపుతుందా అన్నది చూడాలి.

పృధ్వీరాజ్ గోసుకొండ
ఎడిటర్

### భద్రాద్రిలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి..)పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు, ఆభరణాలు సమర్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరఫున ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి... పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. రక్షాబంధనం కట్టి.. తిరుకల్యా ణానికి సంకల్పం పలికి సర్వవిఘ్నాన శాంతికి... విశ్వక్సేన ఆరాధన నిర్వహించారు. ఆ తర్వాత కల్యాణానికి ఉపయోగించే సామగ్రికి సంప్రోక్షణ తర్వాత... రక్షాబంధనం నిర్వహించి యోక్త్రధారణ చేశారు. అందులో యోక్త్రధారణ.. కదురమ నీయంగా సాగింది. దర్భలతో ప్రత్యేకంగా అల్లినతాడుని... సీతమ్మవారి నడుముకి బిగించారు. దీన్ని యోక్త్రధారణగా పండితులు వివరిస్తారు. సీతారాములకు రక్షాబంధనం కట్టి.. స్వామి గృహస్త ధర్మం కోసం యజ్ఞోపవితరణ చేసి తాంబూలాది సత్కారాలు, కన్యావరుణ నిర్వహించి... తాంబూలాది సత్కారాలు అందించారు. శ్రీరాముడికి సీతమ్మ తగిన వధువని పెద్దలు నిర్ణయించి... ఇరువంశాల గోత్రాలు పఠించారు. స్వామివారి పాద ప్రక్షాళన చేసి మహాదానాలు సమర్పించారు.భక్తులందరికీ: వధూవరులకు మంగళం చేకూర్చాలనే భావనతో అందించే... ఆ ఆశీస్సులు కల్యాణం వీక్షించే భక్తులందరికీ వర్తించేలా ఉంటాయి. కల్యాణ వైభవాన్ని చాటిచెప్పేలా... చూర్ణికను పఠించారు. వేదమంత్రోచ్చరణాలు మారుమోగుతుండగా జీలకర్ర బెల్లం మిశ్రమాన్ని సీతారాముల శిరస్సుపై ఉంచారు. ఇది శుభ ముహూర్తం. జగత్ కల్యాణ శుభసన్నివేశం. ఆ కమనీయ వేడుకను కనులారా వీక్షించి భక్తులు తన్మయత్వం పొందారు. ఉదయం పదిన్నర గంటలకు... కల్యాణ మహోత్సవ క్రతువు మొదలుకాగా సరిగ్గా అభిజిత్ లగ్నంలో స్వామివారు.. సీతమ్మ మెడలో మాంగళ్యధారణ చేశారు. సోమవారం శ్రీరాముడి మహాపట్టాభిషేక మహోత్సవం జరగనుంది. శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో 1,400 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు.రెండేండ్ల తర్వాత స్వామివారి కల్యాణానికి భక్తులను అనుమతించడంతో.. మిథిలా స్టేడియం కిక్కిరిసిపోయింది. ఆలయ వీధులు భక్తజనసందోహంగా మారాయి. శ్రీరామ నామస్మరణతో భద్రగిరి మారుమోగింది. కొవిడ్ కారణంగా రెండేళ్ల పాటు శ్రీరామనవమి ఉత్సవాలను ఆంతరంగికంగానే నిర్వహించారు.

### కెసిఆర్ స్వగ్రామం చింతమడకలో శ్రీరామనవమి సందడి

(మొదటి పేజీ తరువాయి..)సీతారామ స్వామివారికి సమర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఆలయాన్ని అత్యంత సుందరంగా నిర్మించు కున్నట్లు తెలిపారు. రాముడి దీవెనలతో కలలో కూడా జరగని కాళేశ్వరం పనిని సీఎం కేసీఆర్ కృషితో చేసుకున్నామని, గ్రామంలో చెరువులు, కాల్వలు, జలకళతో నిండాయని చెప్పారు. మండు టెండలల్లో గోదావరి జలాలు పారి పరవళ్లు తొక్కుతున్నాయని, చెరువు చెల్కలు నిండి పాత రోజులు గుర్తుకొచ్చా యని వివరించారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులుతో చింతలు లేని మడకగా చింతమడక గ్రామాభివృద్ధి జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రంలోనే శ్రీరాముల వారు కుటుంబ సమేతంగా ఉన్న ఏకశిలా విగ్రహం చింతమడకలో ఉండటం గ్రామ ప్రజల అదృష్టంగా పేర్కొన్నారు. రూ.3 కోట్లతో శివాలయం పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఆలయంలో నిత్యం పూజా కార్యక్రమాలు జరిగేలా గ్రామస్తులు చూడాలని కోరారు. రాష్ట్రంలో యాదాద్రి ఆలయంతో పాటు అనేక దేవాలయాలను పునర్మించుకుంటు న్నామని, గత చరిత్రలో దేవలయాల నిధులు ప్రభుత్వాలు ఉపయోగించాయని, కానీ తెలంగాణ ప్రభుత్వ నిధులే దేవాలయాలకు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. సీఎం కేసీఆర్కు దైవ భక్తి ఎక్కువని, ఏ కార్యక్రమం చేపట్టినా దేవుడికి పూజ చేస్తారన్నారు. తెలంగాణ ఉద్యమం ప్రారంభించిన నాడు కోనాయపల్లి వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని కేసీఆర్ బయల్దేరారని హరీష్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ హంసకేతన్ రెడ్డి సంప్రదాయంగా మంత్రిని సన్మానిం చారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవానికి ఆద్యుడు జ్యోతిబా పూలే

(మొదటి పేజీ తరువాయి..)ఓ రకంగా చెప్పాలంటే తను అనుభవించిన కష్టాలు...సామాజిక అవమానాలు ఇతరులు పడకూడదన్న భావనతో సంస్కరణలకు శ్రీకారం చుట్టిని మహామనిషి. ఓ రకంగా అంబేద్కర్ కంటే పూర్వమే ఆయన అనేక రకాలుగా కులవిక్షను ఎదుర్కొని సమాజంలో ధీరుడిగా నిలిచాడు. కుల వ్యవస్థపై తిరగబడి 'క్రాంతి సూర్య'గా పేరుబడ్డ సంస్కర్త. ఆదిమ సమాజం నుండి ఆధునిక నాగరిక సమాజం వరకు మానవజాతి వికాసానికి ప్రధాన కారణం విద్య. విద్య ప్రాధాన్యతను, దాని విశిష్టతను, మానవాభివృద్ధిలో దాని పాత్రను తెలిపిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే. ఒకరోజు బ్రాహ్మణ మిత్రుని పెండ్లి ఊరేగింపులో జరిగిన అవమానపు సంఘటన జ్యోతిబా జీవిత గమనాన్ని మార్చేసింది. ఈ దుస్సంఘటనతో సామాజిక అసమానతల వల్ల ఒక వ్యక్తికి జరిగిన వివక్ష, అవమానం యావత్ జాతికి అవమానంగా ఆయన భావించారు. మన అంటరానితనాన్ని అమెరికా జాత్యహంకారంతో పోల్చిన జోతిబా అనారోగ్యంతో 1890 నవంబర్ 11న మరణించారు.అశేష జన బాహుళ్యానికి విజ్ఞాన వెలుగులు నింపాలని, లింగ, కుల, మత వివక్ష అసమాన ఆచరణలకు వ్యతిరేకంగా సమానత్వం కోసం ఆచరణాత్మక పోరాటాలను, ఉద్యమాలను నిర్మించి ఫలితాలను సమాజంలోని అట్టడుగు, నిమ్న వర్గాలకు అందించిన క్రాంతి దార్శనికుడు మహాత్మ జ్యోతిబాపూలే. తన జాతి పురోగతికి అడ్డుగోడలుగా ఉన్న సనాతన హిందూ సామాజిక వ్యవస్థలోని వివిధ వివక్ష రూపాలలో ఉన్న అసమానతలను కూకటివేళ్లతో పెకలించాలనే ఒక సృజనాత్మక మేధోమథనానికి అంకురార్పణ పడింది. రాజకీయ దాస్యం కంటే సామాజిక దాస్యం పైనే పోరాడాలని కృత నిశ్చయానికి వచ్చారు. థామస్ పెయిన్ రాసిన 'రైట్స్ ఆఫ్ మెన్' అన్న గ్రంథంతో ఉత్తేజితుడయ్యాడు. భారతదేశం వెనుకబడటానికి దేశ జనాభాలో 50 శాతం ఉన్న మహిళలకు విద్య లేకపోవడమేనని గుర్తించిన పూలే, తన భార్య సావిత్రిబాయిని విద్యావంతురాలుగా తీర్చిదిద్ది పూణెలిలోని బుధవార పేట ఖీడే గృహంలో తొలిసారిగా బాలికల కోసం పాఠశాలను ప్రారంభించాడు. 3, జూలై 1851న బుధవారపేటలో దళిత బాలికల కోసం ప్రత్యేక పాఠశాలను నెలకొల్పారు. అనాథల కోసం ఆశ్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఆ కాలంలో బ్రాహ్మణులు పాఠశాలల్లో తమ కులస్తులకే చదువు చెప్పేవారు. దళితులను రానిచ్చినా వేరుగా కూర్చోబెట్టేవారు. సావిత్రి బాయితో, నాటి ఆచారం ప్రకారం అతి చిన్న వయసులో, జోతిబా పెళ్లి అయింది. జోతిబా ఉత్సాహం గమనించిన పర్షియన్ పండితుడు మున్షీ గఫార్ బేగ్, బ్రిటిష్ ఉద్యోగి లిజిత్ సాహబ్ లు అతని బంగారు భవిష్యత్తుకు చదువు అవసరమని తండ్రికి నచ్చజెప్పారు. 1841లో మూడేళ్ల విరామం తర్వాత 14 ఏళ్ల వయసులో జోతిబా స్కాటిష్ మిషనరి బడిలో చేరాడు. అక్కడ ఏడవ తరగతి వరకు చదివాడు. బడిలో, ఆంగ్లో అమెరికన్ రాజకీయ సిద్ధాంతవేత్త, తాత్వికుడు, విప్లవకారి థామస్ పెయిన్ పుస్తకం 'మనిషి హక్కులు' చదివారు. ఈ పుస్తకం ఆయనలో సామాజిక పరివర్తనా దృష్టి కలిగించింది. క్రైస్తవ మిషనరీల పరిచయంతో పూలే జ్ఞానం పెరిగింది. 1848 లోనే దళిత బాలికలకు, స్త్రీలకు పాఠశాలలు ప్రారంభించారు. బాలికలకు, స్త్రీలకు, దళితులకు పాఠశాలలు ప్రారంభించిన తొలి భారతీయుడు జ్యోతిరావు. జోతిబా దంపతులు వితంతు వివాహాలను ప్రోత్సహించారు. దేవదాసీ, సతీ సహగమన దురాచారాలకు వ్యతిరేకంగా, రైతు పన్నుల రద్దుకు, సాగునీటి కాలువల నిర్మాణానికి, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు నడిపారు. బ్రాహ్మణ వితంతువులకు గుండు గీయవద్దని క్షురకులకు నచ్చజెప్పారు. వడ్డీ వ్యాపారుల ఉచ్చులో పడకుండా రైతులను చైతన్య పరిచారు. మానభంగాలకు గురయిన వితంతు గర్భవతుల సురక్షిత ప్రసవాలకు, వారి పిల్లల సంరక్షణకు 'శిశు హత్య నిరోధక కేంద్రాలు' ప్రారంభించారు. వితంతువులు, నిరాధార బాలల పోషణకు ఆశ్రమాలు ప్రారంభించారు. విద్యా హక్కు గురించి ప్రచారం చేశారు. బడి మానే పిల్లల సంఖ్య తగ్గించడానికి విద్యార్థులకు భోజన, గృహ వసతులు కల్పించారు. విద్యార్థి వేతనాలు ఇచ్చారు. పోషకాహార లోపాలు అరికట్టడానికి పిల్లలకు సమతుల ఆహారం అందించారు. తమ పాఠశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేశారు. పిల్లలకు చిత్రలేఖనం, కళలు నేర్పారు. తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశాలు జరిపారు. పిల్లల మానసిక వికాసంపై దృష్టి కేంద్రీకరించారు. రైతులు, దళితులు, వెనుకబడిన తరగతులవారు, వారి పిల్లలు, కార్మికుల కోసం రాత్రి బడులు ప్రారంభించారు. దళితుల కోసం 1850లో రెండు విద్యా సంస్థలు స్థాపించారు. బ్రాహ్మణత్వ ఆధిపత్య వ్యతిరేక ఉద్యమాల నిర్మాణానికి పూలే 1873లో 'సత్యశోధక సమాజ్'ను స్థాపించారు. ఇది బ్రాహ్మణత్వ ఆచారాలు, ఛాందస భావాలు, విగ్రహారాధన, కుల వ్యవస్థలకు వ్యతిరేకంగా శూద్రులను చైతన్య పరిచింది. సాంస్కృతిక నిరసనలను, కట్న కానుకలు, పూజారులు, మంత్ర శ్లోకాలు లేని నిరాడంబర పెళ్ళిళ్ళను, కులాంతర, వితంతు వివాహాలను ప్రోత్సహించింది. జోతిబా తన సంపాదనంతా విద్యాలయాలకు, సేవా సంస్థలకు, సామాజిక కార్యక్రమాలకు ఖర్చు పెట్టారు. చివరికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తన ఆరోగ్య చికిత్సకు కూడా డబ్బు లేదు. ' తాను ఆచరించే 'సత్య మతం' మానవతావాద మతమని ప్రశంసించారు. 'బ్రాహ్మణాధిపత్య సంస్థలను తీవ్రంగా విమర్శించారు. దళితులకు సభ్యత్వం ఇవ్వని సార్వజనిక సభ, కాంగ్రెస్ కోరుతున్న పరిపాలన బ్రాహ్మణీయతకు దారి తీస్తుందని తన రచనల్లో హెచ్చరించారు.

## నెరవేరనున్న రోజా, అంబటిల కల

(మొదటి పేజీ తరువాయి..)క్రమంలో మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మాత్రం అలకవహించారు. దీంతో ఆయన నివాసానికి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వెళ్లారు. అలిగిన బాలినేనిని బుజ్జగించాలని సజ్జలకు సీఎం జగన్ ఆదేశించారు. అయితే ఇందుకు సంబంధించి ఏపీ స్టేట్ డెవలప్మెంట్ బోర్డును త్వరలో ఏర్పాటు చేయనున్నారు.

## రెండో విడత పాదయాత్రతో చరిత్ర సృష్టిద్దాం

(మొదటి పేజీ తరువాయి..) **హైదరాబాద్, ఏప్రిల్ 10 (అక్షర వెలుగు):** "పాతబస్తీ నుండి తొలి విడత 'ప్రజా సంగ్రామ యాత్ర' చేస్తామంటే ఎవరూ నమ్మలేదు. పాతబస్తీకి పోయి సభ పెట్టే దమ్ముందా? అని చాలా మంది నవ్వుకున్నరు. భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులతో పాతబస్తీలో కనీవినీ ఎరగని రీతిలో సభ పెట్టి సత్తా చూపినం. బీజేపీ ఎక్కడికైనా పోగలదు. ప్రజల కోసం ఎంతకైనా తెగించగలదనే సంకేతాలను పంపినం. ఆనాడు ప్రారంభించిన పాదయాత్ర విజయవంతమై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది. రాష్ట్ర శాఖ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రను స్ఫూర్తిగా తీసుకుని దేశవ్యాప్తంగా పాదయాత్రలు చేపట్టాలని జాతీయ నాయకత్వం పేర్కొన్నదంటే అది మనందరికీ గర్వకారణం. ఈసారి కూడా అష్టాదశ శక్తి పీఠమైన జోగులాంబ అమ్మవారి ఆలయం నుండి రెండో విడత ప్రజా సంగ్రామ యాత్ర చేపట్టబోతున్నం. అమ్మవారి ఆశీస్సులతో కార్యకర్తల కృషి, ప్రజల మద్దతులో చేపట్టే ఈ యాత్రతో తెలంగాణలో మరో చరిత్ర స్రుష్టిద్దాం."అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. పార్టీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుండి రెండో విడత ప్రజా సంగ్రామ యాత్ర చేపట్టనున్న నేపథ్యంలో పాదయాత్ర ప్రాంతాల్లోని అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయ కర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్ తోపాటు పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు డీకే అరుణ, మాజీ ఎంపీ చాడ సురేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కూన శ్రీశైలం గౌడ్, నందీశ్వర్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు దుగ్యాల ప్రదీప్ కుమార్, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బంగారు శ్రుతి, మంత్రి శ్రీనివాసులు, పాదయాత్ర కమిటీ ప్రముఖ్ డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, కోశాధికారి బండారి శాంతి కుమార్, సహ ప్రముఖ్ లు టి.వీరేందర్ గౌడ్, కుమ్మరి శంకర్, కార్యదర్శి కొల్లి మాధవి, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ తదితరులు హాజరయ్యారు.

### నేడే ఎపి కేబినేట్ విస్తరణ

(మొదటి పేజీ తరువాయి..) న్యాయం పాటించారు. కేబినెట్ జాబితాను విడుదల చేశారు. మంత్రులుగా ప్రమాణం స్వీకారం చేయనున్న వారిలో గుడివాడ అమర్నాథ్,దాడిశెట్టి రాజా,బొత్స సత్యనారాయణ, రాజన్నదొర,ధర్మాన ప్రసాదరావు సీదిరి అప్పలరాజు,జోగి రమేష్,విశ్వసరాయ కళావతి,అంబటి రాంబాబు,కొట్టు సత్యనారాయణ,తానేటి వనిత,కారుమూరి నాగేశ్వరరావు,మేరుగ నాగార్జున, బూడి ముత్యాలనాయుడు,విడుదల రజిని,కాకాణి గోవర్ధన్రెడ్డి,అంజాద్ భాష,పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,బుగ్గన రాజేంద్రనాథ్రెడ్డి,పినిపె విశ్వరూప్, గుమ్మనూరు జయరాం,ఆర్కే రోజా, ఉషశ్రీ చరణ్ ఉన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డితో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి భేటీ ముగిసింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'మంత్రివర్గ కూర్పుపై కసరత్తు పూర్తయింది. రాత్రి 7 గంటలకు రాజ్భవన్కు మంత్రుల జాబితాను పంపుతాం' అని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఇదిలా ఉంటే సీఎం జగన్ తొలిసారి కేబినెట్ కూర్పులో 56 శాతం బలహీనవర్గాల వారే ఉన్నారు. ఈ సారి బలహీనవర్గాల శాతం మరింత పెంచాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పాతమంత్రుల్లో బొత్స సత్యనారాయణ, అంజాద్ బాషా, జయరామ్,పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బుగ్గన రాజేందర నాథ్ రెడ్డిలను కొనసాగించారు. రాత్రికల్లా నూతన మంత్రుల జాబితా గవర్నర్ వద్దకు వెళ్లనున్నట్లు సమాచారం. అనంతరం అందుబాటులో ఉండాలంటూ సీఎంవో నుంచి ఆ 25 మంది ఎమ్మెల్యేలకు ఫోన్లు వెళతాయి. ఏపీ నూతన కేబినెట్ ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారయ్యింది. సోమవారం ఉదయం 11.31 గంటలకు కొత్త మంత్రులు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈనెల 7న సీఎం జగన్ కేబినెట్ సమావేశం ఏర్పాటు చేసి... మంత్రులందరి నుంచి రాజీనామాలు తీసుకున్నారు. 'మీలో కొందరు సోమవారం మళ్లీ ప్రమాణ స్వీకారం చేస్తారు' అని తెలిపారు. 'సీనియర్లకు మళ్లీ చాన్స్' అని సంకేతాలు పంపారు. పాత మంత్రులందరితో రాజీనామాలు చేయించి... కొత్త మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించాలన్నది జగన్ ప్రణాళిక. కానీ... దాదాపు రెండు రోజులు రాజీనామా పత్రాలను జగన్ తనవద్దే పెట్టుకున్నారు. వాటిని గవర్నర్ వద్దకు పంపడంలో డోలాయమానం ప్రదర్శించారు. ఎట్టకేలకు... శనివారం రాత్రి 7.30గంటల సమయంలో రాజీనామాల ఫైలు రాజ్భవన్కు చేరింది. ఆదివారం మంత్రుల రాజీనామాలను గవర్నర్ ఆమోదిస్తారని తెలుస్తోంది. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై జగన్ కులాల లెక్కలు వేసి నిర్ధారించారని సమాచారం. తర్వాత మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయనున్న నేతలకు జగన్ స్వయంగా ఫోన్ చేస్తారు. ఆపై మంత్రివర్గ జాబితాను అధికారికంగా వెల్లడిస్తారు.

## సామాన్యుడి చేతికి అధికారమే అంతిమ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..) ఆయన..లిబర్టీలోని పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలు, వాలంటీర్లతో సమావేశమయ్యారు. అంతకు ముందు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, పలు రంగాలకు చెందిన ప్రముఖులు, విశ్రాంత ఉన్నతాధికారులు, సామాజిక కార్యకర్తలు సోమ్ నాథ్ బార్తి ఆధ్వర్యంలో ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాధరఉగా ఆహ్వానించారు. అనంతరం ఈ నెల 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని చేపట్టనున్న మహాపాదయాత్ర పోస్టర్ ను పార్టీ నేతలతో కలిసి ఆవిష్కరించారు.

## కేంద్రంపై టీఆర్ఎస్ దండయాత్ర

(మొదటి పేజీ తరువాయి..)తదితర పేర్లతో భారీ హోర్డింగులు ఏర్పాటు చేశారు. కొంత మంది రైతు ప్రేమికులు దీక్షకు మద్దతుగా రిక్షాలపై కూడా ప్రచారం చేపట్టారు. కాయస్త రామ్ ప్రతాప్ రాయ్ శ్రీవాస్తవ్ అనే కేసీఆర్ అభిమాని 'సునెహరా తెలంగాణ' పేరుతో తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి పథకాలను వివరిస్తూ ఆటోలో ఢిల్లీ వీధుల్లో తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ నుంచి ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉన్నదని టీఆర్ఎస్ లోక్సభా పక్ష నేత నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ధాన్యాన్ని సేకరించేదాకా కేంద్రాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు. తెలంగాణ రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయబోమని చెప్తున్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్కు పంజాబ్కు వెళ్లి అదేమాట చెప్పే ధైర్యం ఉన్నదా అని ఎంపీ రంజిత్ రెడ్డి ప్రశ్నించారు. పంటల సేకరణలో జాతీయ విధానం ఉండాలన్నదే తమ డిమాండ్ అని స్పష్టంచే శారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పి యాసంగి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలు నూకలు తినాలన్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్కు నూకలు చెల్లిస్తామని హెచ్చరించారు. కేంద్రంతో వడ్లు కొనిపిస్తామన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇప్పుడు ఎక్కడికి పోయారని రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్రెడ్డి ప్రశ్నించారు. రైతులపై బీజేపీకి ఏమాత్రం ప్రేమలేదని విమర్శించారు. యాసంగి వడ్ల విషయంతో బీజేపీ నేతల ఉత్తర కుమార ప్రగల్భాలు బయటపడ్డాయని ఎద్దేవా చేశారు. రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని, రైతుల కష్టాలను దేశ ప్రజలకు వెల్లడించేందుకే దీక్ష చేపట్టామని టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కేశవరావు చెప్పారు. రైతులకు ద్రోహం చేసిన ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఇప్పటికే రైతుల ఆందోళనలతో కేంద్రం నల్ల చట్టాలను వెనక్కి తీసుకున్నదని గుర్తుచేశారు. బీజేపీ ప్రభుత్వ విధానాలతో దేశ ఆహార భద్రతకు ముప్పు వాటిల్లుతున్నదని విమర్శించారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్లో టీఆర్ఎస్ దీక్ష ఏర్పాట్లను ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, ఎంపీలు సురేశ్ రెడ్డి, బీబీ పాటిల్, ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తాతో కలిసి ఎమ్మెల్సీ కవిత పరిశీలించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం రైతు మద్దతు చర్యలతో తెలంగాణ హరిత ప్రదేశంగా మారిందని చెప్పారు. ధాన్యం సేకరణలో కేంద్ర ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం సేకరణ కేంద్ర పభ్రుత్వ బాధ్యత అని చెప్పారు. రాష్ట్రంలో పంటల దిగుబడి రెండు రెట్లు పెరిగిందన్నారు. తెలంగాణలో పండిన ప్రతి ధాన్యపు గింజను కేంద్రం కొనాల్సిందేనని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతులు ఢిల్లీ రోడ్లపై ఆందోళనకు సిద్ధమయ్యారని చెప్పారు. ధాన్యం సేకరణపై గల్లీ నుంచి ఢిల్లీ వరకు అందరూ డిమాండ్ చేస్తున్నారని వెల్లడించారు. జాతీయ స్థాయిలో సమగ్ర ధాన్యం సేకరణ విధానం కొనసాగాలన్నారు. ధాన్యం కొనుగోలును డిమాండ్ చేస్తూ ఢిల్లీ కేంద్రంగా రేపు భారీ ధర్నా చేస్తామని ఎంపీ సురేశ్ రెడ్డి అన్నారు. జాతీయ స్థాయిలో ఒకే ధాన్యం సేకరణ పాలసీ ఉండాలన్నారు. సమాఖ్య స్ఫూర్తిని కాపాడటంలో కేంద్ర ప్రభుత్వం విఫలమయిందని విమర్శించారు. కేంద్రం తీరుకు నిరసనగా గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఆందోళన చేస్తున్నామన్నారు. కేంద్రంలోని మోదీ సర్కార్ రైతు వ్యతిరేక ప్రభుత్వమని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ విమర్శించారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న మోదీ మాట తప్పారని విమర్శించారు. రాష్ట్రంలో రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా మని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేయాలని గత ఆరు నెలలుగా సంప్రదింపులు జరుపుతు న్నామని చెప్పారు. ఎన్నిసార్లు చర్చించినా కేంద్ర వైఖరి మారడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ధాన్యం సేకరణంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. అందుకే ఢిల్లీ కేంద్రంగా నేడు భారీ ధర్నా చేస్తున్నా మని వెల్లడించారు.

### పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ క్లీన్బౌల్డ్

(మొదటి పేజీ తరువాయి..) ప్రజలనుద్దేశించి ట్విట్టర్లో మాట్లాడారు. గత రాత్రి జరిగిన నాటకీయ పరిణామాల తర్వాత పాక్ తీవ్రమైన సంక్షోభం నుండి బయటపడిందంటూ వ్యాఖ్యానించారు. ' దేశం, పార్లమెంట్ ఎట్టకేలకు నిన్న రాత్రి తీవ్రమైన సంక్షోభం నుండి విముక్తి పొందాయి. కొత్త ఉషోదయాన్ని చూస్తున్న పాక్ దేశానికి అభినందనలు' అని షెహబాజ్ ట్వీట్ చేశారు. కొత్త ప్రభుత్వంలో రాజకీయ ప్రత్యర్థులపై ఎలాంటి ప్రతీకార చర్యలు ఉండవని, అయితే చట్టం తన పని తాను చేసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ' మేము ఎవరిపైనా ప్రతీకారం తీర్చుకోము, ఎవరికీ అన్యాయం చేయం, మేము ఎవరినీ జైలులో పెట్టం, చట్టం దాని పని అది చేస్తుంది' అని ట్వీట్ చేశారు. నూతన ప్రధానిని ఎన్నుకునేందుకు పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీ సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు తిరిగి సమావేశం కానుంది. షెహబాజ్ షరీఫ్ను ఉమ్మడి అభ్యర్థిగా ప్రతిపక్షం ప్రకటించింది. పాకిస్తాన్ ప్రధాన మంత్రి ఇమ్రాన్ ఖాన్ ఒక రోజంతా జరిగిన హై డ్రామా తర్వాత ఆదివారం తెల్లవారు జామున జరిగిన అవిశ్వాస తీర్మానం ద్వారా పదవి నుండి తొలగించబడ్డారు, సభ విశ్వాసాన్ని కోల్పోయిన తర్వాత ఇంటికి పంపబడిన పాకిస్థాన్ చరిత్రలో మొదటి ప్రధానిగా నిలిచారు. 342 మంది సభ్యుల జాతీయ అసెంబ్లీలో 174 మంది సభ్యుల మద్దతును పొందింది. నాటకీయత, బహుళ వాయిదాలతో నిండిన రోజున ప్రధానమంత్రిని గద్దె దింపడానికి దిగువ సభలో అవసరమైన 172 మంది కంటే ఎక్కువ సంఖ్యను పొందింది. అవిశ్వాస తీర్మానం ద్వారా పాకిస్థాన్ చరిత్రలో ఇంత వరకు ఏ ప్రధానమంత్రిని గద్దె దిగలేదు. ఇమ్రాన్ ఖాన్(69) ఓటింగ్ సమయంలో దిగువ సభలో లేరు. ఓటింగ్ సందర్భంగా ఆయన పార్టీ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. అయితే, పిటిఐ అసమ్మతి సభ్యులు సభలోనే ఉండి ప్రభుత్వ బెంచ్లపై కూర్చున్నారు. ఉమ్మడి ప్రతిపక్షం ఇప్పటికే పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ (పీఎంఎల్-ఎన్) అధ్యక్షుడు షెహబాజ్ షరీఫ్ను ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటించింది.

### హైకోర్టు న్యాయవాది వెంకటేశ్వర్లు హత్య

(మొదటి పేజీ తరువాయి..)కుటుంబ సభ్యులకు సమాచారం అందివ్వడంతో అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులు మృతదేహాన్ని గుర్తించారు. గుర్తు తెలియని వ్యక్తులు వెంకటేశ్వర్లును హత్య చేసి రోడ్డు పక్కన పడేసి ఉంటారని కుటుంబసభ్యుల అనుమానం వ్యక్తం చేశారు. మహానంది పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అయితే న్యాయవాది ఆవుల వెంకటేశ్వర్లును దారుణంగా హత్య చేశారని అనుమానిస్తున్నారు. కర్నూలు నగర శివారులోని సఫా ఇంజనీరింగ్ కాలేజ్ దగ్గర వెంకటేశ్వర్లు మృత దేహాన్ని గుర్తించిన పోలీసులు. హత్య చేసి రోడ్డు పక్కన పారేసి ఉంటారని భావిస్తున్నారు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు ఈ నెల 7 వ తేది నుంచి అదృశ్యమైన వెంకటేశ్వర్లు చింతకుంటలో తమ్ముని వద్దకు వెళ్లి తిరిగివస్తూ కనిపించకుండా పోయారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మహానంది పీఎస్ లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. మృతుడు వెంకటేశ్వర్లు కర్నూలు నగరంలోని టెలికం నగర్లో నివాసం ఉంటున్నారు. రియల్ ఎస్టేట్ వివాదాల్లో వకాలత్ తీసుకొని కోర్టులో ఆయన వాదిస్తున్నారు. భూ వివాదం క్రమంలోనే.. ఆయనను హత్య చేసి ఉంటారని... పోలీసులు భావిస్తున్నారు. వీటిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### కరోనా గ్యాప్ తీసుకుంది.. పూర్తిగా సమిసిపోలేదు

(మొదటి పేజీ తరువాయి..)వ్యాఖ్యలు చేశారు. కరోనా అనేది పెద్ద సంక్షోభం. అందరూ సంక్షోభం ముగిసిందని అనుకుంటున్నారు. అది గ్యాప్ తీసుకుంది అంతే. మళ్లీ ఎప్పుడు రూపాంతం చెంది, బయటికి వస్తుందో ఎవ్వరికీ తెలియదు. ఇది బహుముఖీనమైన రోగం. ప్రజల మద్దతుంటే దీని నుంచి బయటపడగలం అని మోదీ వ్యాఖ్యానించారు .




# కనుల పండుగగా.. సీతారాముల కల్యాణమహోత్సవం

## కరీంనగర్ జిల్లాలో..

### వావిలాలపల్లి రామాలయంలో శ్రీరామనవమి

**కరీంనగర్, ఏప్రిల్ 10 (అక్షర వెలుగు):** కరీంనగర్‌లోని వావిలాలపల్లి రామాలయం లో శ్రీరామనవమి సందర్భంగా వైభవంగా శ్రీ సీతారమచంద్రస్వామి వారి కల్యాణం చాలా వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణం లో ప్రధాన అర్చకుడు సత్యనారాయణ చారీ శేషం పార్థ సారథి అద్వర్యం లో ఘనంగా స్వామి వారి కళ్యాణం జరిపించారు. స్వామి వారికీ పట్టు వస్త్రాలు కార్పొరేటర్ మేచినేని వనజ అశోక్ రావు దంపతులు సమర్పించారు. స్వామి వారికీ ముత్యాల తలంబ్రాలను మేచినేని అశోక్ రావు సమర్పించారు.ఈ కళ్యాణం లో కైలాస్ దంపతులు మరియు సాగి సంజీవ్ రావు దంపతులు తో పాటు ఆలయా గౌరవ అధక్షులు మేచినేని అశోక్ రావు, అధ్యక్షులు నారాయణ్ రావు మేచినేని పవన్ రావు వెంకటేశం, రమ్యకృష్ణ ప్రవీణ్ రావు, వెంకట్ రావు, రవీందర్ రావు మైసని మనోహర్ తో పాటు సుమారు 1000 మంది భక్తులు ఈ కళ్యాణం లో పాల్గొన్నారు.



### ఆదర్శనగర్ శివాలయంలో



ఆదర్శనగర్ శివాలయంలో లో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణం రంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమం మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్ తో పాటుగా ఆలయ కమిటీ సభ్యులు మెతుకు కనకయ్య డి భూమి రెడ్డి డి గంధం లక్ష్మణ రాంబ్రహ్మం చిలుక లింగారెడ్డి ఇ తోట సత్యం రమణ దేవేందర్ రామ్మూర్తి గోపి కోటేశ్వర్ శ్రీనివాస్ పిట్టల కనకయ్య రమేష్ మల్లారెడ్డి డి ఇ లక్ష్మణ్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ రాముల కళ్యాణం లో భాగస్వాములయ్యారు అనంతరం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది.

### పారుపల్లి వీధిలోని సీతారమ చంద్ర స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణోత్సవం

### సీతారాముల కల్యాణంలో స్టీల్ బ్యాంక్ వాడకం హర్షనీయం

### శ్రీరామనవమి సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి



పారుపల్లి వీధిలోని సీతారమ చంద్ర స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంలో అన్నదానంలో ఎక్కడ కూడా ప్లాస్టిక్ వాడకం లేకుండా మొత్తం స్టీల్ బ్యాంక్ వాడకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మంత్రి తన్నీరు హరీష్ కృషితో స్టీల్ బ్యాంక్ లు ఏర్పాటుచేశామని వారి పిలుపుమేరకు చాలా శుభ కార్యాలలో పట్టణంలోని స్టీల్ బ్యాంక్ లలోని ప్లేట్ లు , గ్లాస్ లను వాడుతున్నారని ఇకపై ప్లాస్టిక్ పేపర్ లు,గ్లాస్ లు వాడకుండా అందరూ స్టీల్ బ్యాంక్ లను వినియోగించాలన్నారు. మనలో మార్పుతో సమాజంలో మార్పు వస్తుందన్నారు. స్టీల్ బ్యాంక్ వినియోగంతో ఇప్పటికే ప్రజల ఆలోచనలో మార్పు మొదలైందన్నారు. పట్టణంలోని అన్ని ఫంక్షన్ హాల్ లలో సైతం స్టీల్ బ్యాంక్ ని సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. బయట కంటే స్టీల్ బ్యాంక్ లో తక్కువ ధరలకు ప్లేట్ లు, గ్లాస్ లు లభిస్తున్నాయని కావునా పట్టణ ప్రజలంతా ఇట్టి స్టీల్ బాంక్ ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## రంగారెడ్డి జిల్లాలో..

### అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం


**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 10 (అక్షర వెలుగు):** ఇబ్రహీంపట్నం మండలం ఖానాపూర్ గ్రామంలో సీతారాముల కళ్యాణం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళ్యాణం నిర్వహించిన పెద్దలు మడుపు శ్రీ రమ్య వేణు గోపాల్ రావు, డోన్ కని ,కల్పన శ్రీనివాస్ ఈ సందర్భంగా కళ్యాణం నిర్వహించిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ , సీతారాముల కళ్యాణ మహోత్సవం లో పాలుపంచుకోవడం నిజంగా నేను చేసుకున్న అదృష్టమని ఏ జన్మలో చేసుకున్న పుణ్యమని సంతోషపడ్డారు. ఈ కళ్యాణాన్ని చూడడానికి ఖానాపూర్ గ్రామ ప్రజలు వేలాదిగా తరలి వచ్చారు. ఖానాపూర్ గ్రామ వాస్తవ్యులు కాకుండా పక్క గ్రామాల నుండి కూడా కల్యాణాన్ని తిలకించడానికి వచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శివ రాజ్ గౌడ్, వైస్ చైర్మన్ జంగయ్య, కౌన్సిలర్ శంకర్, మాజీ సర్పంచ్ లు చంద్రయ్య గౌడ్, సత్తయ్య, నరసింహ ఆలయ కమిటీ కార్యదర్శి యాదయ్య, కమిటీ మెంబర్లు జంగయ్య, మహేందర్, నరేందర్ , రమేష్, రాములు ,రాజు ,గణేష్ , లక్ష్మణ్, తిరుమల్ ,నాగార్జున ,సోమయ్య ,మాజీ కౌన్సిలర్ శంకరయ్య శ్రీరామ్ కమిటీ సభ్యులు కాకి సత్య కుమార్ ,సిద్ధం అనిల్ గ్రామ ప్రజలు ఆలయ పూజారి తదితరులు పాల్గొన్నారు.

## స్వగ్రామం తిమ్మాపూర్‌లో కేంద్రమంత్రి ప్రత్యేక పూజలు

### గంగాపురం సీతారాములోరి కల్యాణోత్సవంలో పాల్గొన్న కిషన్ రెడ్డి దంపతులు


### గ్రామస్తులు, నాయకులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న గంగాపురం కిషన్ రెడ్డి

### తిమ్మాపూర్‌కు తరలివచ్చిన బీజేపీ, బీజేవైఎం నాయకులు



**కందుకూరు, ఏప్రిల్ 10 (అక్షర వెలుగు):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. స్వగ్రామానికి ఉదయమే చేరుకున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి శ్రీరామాంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సీతారాముల వారి కల్యాణంలో పాల్గొన్నారు. గ్రామస్తులు సహా స్థానిక నాయకులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీరాములోరి కల్యాణోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చిన తెలంగాణ జనసమితి పార్టీ ప్రొఫెసర్ కోదండరామ్ కి అందెల శ్రీరాములును ప్రత్యేకంగా పరిచయం చేశారు. గత ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గంలో పోటీ చేసి మంచి ఓట్లను సాధించారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా అందెల శ్రీ రాములు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కి కోదండరామ్ కి ధన్యవాదలు తెలిపారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి , మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ , కందుకూర్ ఎంపీపీ మంద జ్యోతి పాండు , సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి , అమరేందర్ రెడ్డి , యెగ్గిడి సత్తయ్య , మాదారం రమేశ్ గౌడ్ , వెంకటేశ్ ముదిరాజ్, బీజేపీ , బీజేవైఎం నాయకులు, స్థానికులు పెద్దఎత్తున పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.

## ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



**నాగార్జునసాగర్, ఏప్రిల్ 10 (అక్షర వెలుగు):** నాగార్జునసాగర్ లో శ్రీరామనవమి వేడుకలు ఆదివారము భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పైలాన్ లోని శ్రీ కోదండ రామాలయం లో సీతారాముల కళ్యాణం కన్నుల పండుగ లా జరిగింది. స్వామివారి కల్యాణానికి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి నందికొండ మున్సిపల్ చైర్మన్ కర్ణ అనూష శరత్ రెడ్డి లు సీతా రాముల వారి కి పట్టు వస్త్రాలు తలంబ్రాలు లు సమర్పించారు. స్వామివారి కళ్యాణాన్ని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి దంపతులు సుబ్బారావు దంపతులు పాల్గొనగా అర్చకులు శ్రీపాద శాస్త్రి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. హిల్ కాలనీ శ్రీ రమ సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పాల్గొన్నారు. కళ్యాణం లో పాల్గొన్న దంపతులు సీఐ గౌరవనాయుడు దంపతులు ఎస్సై రాంబాబు తదితరులు పాల్గొన్నారు. స్వామివారి కల్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వికారాబాద్ జిల్లాలో...

### ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం



**దోమ, ఏప్రిల్ 10 (అక్షర వెలుగు):** దోమ మండల పరిధిలోని హనుమాన్ దేవాలయం లో సీతరాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. సీతారాముల కల్యాణానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో సందడి వాతావరణం నెలకొంది ఈ మహోత్సవం లో దోమ సర్పంచ్ కే రాజీ రెడ్డి దంపతులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### అందరికీ శ్రీరాముని ఆశీస్సులు ఉండాలి

#### పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



శ్రీరామనవమి సందర్భంగా దోమ మండల కేంద్రంలో జరిగిన సీతారా ముల కళ్యాణంలో పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దోమ సర్పంచ్ కే రాజీరెడ్డి తెరాస మండల అధ్యక్షుడు గోపాల్ గౌడ్, ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### పరిగి హనుమాన్ దేవాలయంలో



పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో జరిగిన సీతారా ముల కళ్యాణంలో పాల్గొన్నా పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, తెరాస రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి పాల్గొన్నా రు. సీతారాముల ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించేలా దీవించాలని సీతారా మచంద్రులను ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్స్, పట్టణ నాయకులు, పట్టణ ప్రజలు, యువకులు తదితరుల పాల్గొన్నారు.

## అంగరంగ వైభోగంగా భద్రాద్రి రాములోరి కళ్యాణం

### సీతారామచంద్ర స్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన పొదెం వీరయ్య దంపతులు



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 10 (అక్షర వెలుగు):** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణోత్సవం సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు మరియు కల్యాణోత్సవ పూల దండలు అధికారికంగా సమర్పించిన గౌరవ భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు పొదెం వీరయ్య. వేడుకకు హాజరైన అశేష భక్తజనం ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందజేత ఈ సారి కూడా హాజరు కాని సీఎం భద్రాద్రి దివ్యక్షేత్రంలో ఆదివారం శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. వేకువజామునే అర్చకులు ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం చిరుత అంతరాలయంలో ధ్రువమూర్తులకు ఏకాంతంగా కల్యాణం జరిపించారు. తదుపరి శ్రీసీతారామచంద్రస్వామి వారిని అందంగా ముస్తాబుచేసి పల్లకిపై ఊరేగింపుగా మిథిలా ప్రాంగణానికి తీసుకొచ్చారు. బాజా భజంత్రీలు, సన్నాయి మేళం నడుమ జై శ్రీరామ్... జై శ్రీరామ్.. అంటూ భక్తుల జయజయ ధ్వానాలు చేయగా స్వామివారు కల్యాణ రాముడిగా భక్తులకు దర్శనమి చ్చారు. అర్చక స్వాములు మిథిలా ప్రాంగణంలో సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. రామదాసు వారు చేయించిన బంగారు ఆభరణా లను శ్రీసీతారామచంద్ర లక్ష్మణ స్వామి వారికి ధరింపచేశారు.

**రెండేళ్ల తర్వాత ఆడంబరంగా వేడుక..**

గత రెండు సంవత్సరాల నుండి కరోనా కారణంగా శ్రీరామనవమి కల్యాణం జరగకపోవడం చాలా బాధాకరమైన విషయం.ఈరోజు జరిగిన శ్రీరామనవమి ఉత్సవం భద్రాచలం ప్రజలలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.సీతారామచంద్ర స్వామి కళ్యాణం వైభవము ఎంతో అద్భుతంగా జరిగిందని ఎమ్మెల్యే పొదేం వీరయ్య అన్నారు. మధ్యాహ్నం 12:30 కు అభిజిత్ శ్రీస్వామి వారి కళ్యాణం అత్యంత రమణీయంగా జరిగింది. రెండేళ్ల తదుపరి భక్తుల సమక్షంలో ఆడంబరంగా శ్రీ స్వామివారి కళ్యాణం జరగటంతో కళ్యాణాన్ని కనులారా తిలకించిన భక్తులు అమితానందానికి లోనయ్యారు.మంత్రులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, సత్యవతి రాథోడ్ ఈ వేడుకకు హాజరై రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు స్వామివారి కళ్యాణంలో అందజేశారు.

**ఈ సారి కూడా సీతా రాముల కళ్యాణానికి హాజరు కానీ సీఎం.**

ఈ ఏడాది కూడా సీఎం కేసీఆర్ సీతారాముల కల్యాణ మహోత్సవానికి హాజరు కాకపోవడం గమనార్హం. ప్రతీ ఏటా భద్రాద్రి రాములోరి కళ్యాణానికి ముఖ్యమంత్రి, శ్రీరామ పట్టాభిషేకానికి గవర్నర్ హాజరవటం ఆనవాయితీ. 2015 సంవత్సరంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి హోదాలో సీఎం కేసీఆర్ సీతారాముల కళ్యాణ వేడుకకు హాజరయ్యారు. అప్పటి నుంచి నేటి వరకు సీఎం ఈ వేడుకకు హాజరు కాకపోవటం గమనార్హం.

## ఆకాశాన్ని తాగిన సీతారాముల కళ్యాణం

### మండలంలో వైభవంగా శ్రీరాముని కళ్యాణ మహోత్సవం

### శ్రీరామ నామంతో మారుమోగిన ఆలయం

### స్వామివారికి పట్టు వస్త్రాలు అందజేసిన గండ్ర సత్తన్న దంపతులు

### కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



**గణపురం, ఏప్రిల్ 10 (అక్షర వెలుగు):** మండల వ్యాప్తంగా సీతారాముల కల్యాణోత్సవాలు వైభవోపేతంగా జరిగాయి. మండలంలోని చెల్పూర్, మైలారం, గాంధీ నగర్, బస్వరాజుపల్లి, కొండాపూర్, ధర్మారావు పేట, నగరంపల్లిలోని ఆలయాల్లో ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ల ఆధ్వర్యంలో ఆలయాల్లో కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయంలో అర్చకులు గోవర్ధన దుర్వాసాచార్యులు, వేణుగోపాలాచార్యులు, శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో కనుల పండువగా సీతారాముల కళ్యాణం జరిగింది. ఈ వేడుకల్లో బీజేపీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్ చార్జీ, రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తిరెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. బుద్ధారం గ్రామంలో శ్రీరామలింగేశ్వరాలయంలో గండ్ర సత్యనారాయణ రావు, పద్మ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. చెల్పూర్ కేటీపీపీలోని రామలింగేశ్వరాలయంలో సీఈ సిద్దయ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టాభి రామస్వామి దేవాలయం ధర్మకర్తలు, చైర్మన్ జంగిలి శ్రీనివాసరావు, సర్పంచులు నారగాని దేవేందర్, నడిపెల్లి మధుసూదన్ రావు, ఆలూరి కుమారస్వామి, పోతుల ఆగమ్మ, ఆగంరావు, చెరుకు కుమారస్వామి నల్లాని అరుణ, వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, ఎంపీటీసీలు మోటుపతులు శివశంకర్ గౌడ్, పొనగంటి సుధర్మ మల్హార్ రావు, చెన్నూరి రమాదేవి మధుకర్, కొత్త పద్మ వెంకటేశ్వర్లు, బైరగాని తిరుపతి, అయిత రమేశ్, తాళ్ళపెల్లి గోవర్ధన్, రేపాక రాజేందర్, భక్తులు పాల్గొన్నారు.

## పత్రికా విలేకరులపై దాడులు చేయడం సరికాదు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం

**పినపాక , ఏప్రిల్ 10 (అక్షర వెలుగు):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లోని పత్రికా విలేకరులపై దాడి చేయటం పై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని పినపాక మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పత్రికా విలేకరులు అంటే ప్రభుత్వాలకు ప్రజలకు వరదలు లాంటి వారని. పేద ప్రజలకు ఆపదలో ఉన్న సమయంలో వాళ్లకు ప్రభుత్వానికి తెలియజేసే సైనికులుగా పనిచేస్తూ, ప్రజలకు ఎటువంటి ఆపద వచ్చినా సహాయం చేసే వాళ్లే పత్రికా ప్రతినిధులు అవినీతి అక్రమాలు జరిగినా ప్రభుత్వానికి తెలియపరిచే వాళ్లే పత్రికా ప్రతినిధులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా అక్రమార్జన చేస్తుంటే ప్రభుత్వానికి తెలియపరిచే విలేకరులపై దాడి చేసిన వారి పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటామని. ఇటువంటి దాడులు ఇంతకు ముందు ఏ ప్రభుత్వంలో జరగలేదని విలేకరులను కొట్టి న దెబ్బలు మానక ముందే ఎదురు దాడి చేసే పరిస్థితులు వస్తాయి అని తీవ్రంగా ఖండించారు. పత్రికా ప్రతినిధులు తలుచుకుంటే ప్రభుత్వాలే కూలిపోయిన రోజులు ఉన్నాయన్నారు. విలేకరు అనే పదాన్ని పాటించి ప్రజలకు ప్రభుత్వానికి న్యాయం జరిగే విధంగా పని చేయాలన్నారు. పత్రిక ప్రతినిధులకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు.



## ప్రమాద బాధితులను పరామర్శించిన పినపాక ఎమ్మెల్యే రేగా



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 10 (అక్షర వెలుగు):** ఆదివారం మణుగూరు మండలం లోని గుట్ట మల్లారం గ్రామపంచాయతీ చెందిన పులి విజయ కుమారి, జశ్వంత్, సౌమ్య, ఇటీవల కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో విషయం తెలుసుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న వారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. .




# చలన చిత్రం

## అల్లరి నరేశ్ కొత్త చిత్రం.. ఇట్లు మారేడుమిల్లి ప్రజానికం




సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ తర్వాత ఆ స్థాయిలో హాస్యాస్పద సినిమాలతో ప్రేక్షకులను అలరించిన నటుడు అల్లరి నరేష్. ఏడాదికి రెండు మూడు సినిమాలను చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ఉంటాడు. యువ దర్శక, నిర్మాతలకు కామెడీ జోనర్‌లో సినిమా చేయాలంటే మొదట గుర్తొచ్చే పేరు అల్లరి నరేష్. అంతలా నరేశ్ తన నటన, కామెడీ టైమింగ్‌తో రెండు గంటలు హాయిగా నవ్వుకునేలా చేస్తాడు. అయితే గతకొంత కాలంగా ఈయన సినిమాలు ఒకే పంథాలో ఉండటంతో ప్రేక్షకులు నరేష్ సినిమాలను థియేటర్లలో చూడటానికి అంతగా ఆసక్తి చూపడంలేదు. దాంతో నరేష్ రోటీన్‌కు భిన్నంగా గతేడాది 'నాంది' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. కామెడీని పక్కన పెట్టి మొదటి సారి పూర్తి స్థాయిలో నరేష్ ఈ చిత్రంలో సీరియస్ రోల్ పోషించాడు. ఇక ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర భారీ విజయాన్ని సాధించింది.ప్రస్తుతం ఈయన రెండు సినిమాలలో నటిస్తున్నాడు. అందులో 'సభకు నమస్కారం' ఒకటి. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. ఇక లేటెస్ట్‌గానే ఏఆర్ మోహన్ దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నట్లు ప్రకటించాడు. అయితే శ్రీరామ నవమి సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఈ చిత్రానికి 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానికం' అనే ఇంట్రెస్టింగ్ టైటిల్‌ను మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రంలో నరేష్ ఎలక్షన్ ఆఫీసర్‌గా కనిపించనున్నట్లు సమాచారం. శ్రీదేవీ సోడా సెంటర్ ఫేం ఆనంది హీరోయిన్‌గా నటిస్తుంది. జీ స్టూడియోస్, హాస్య మూవీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.

## ఆదిపురుష్ నుంచి మళ్లీ నిరాశే !



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ఖాతాలో ఉన్న పాన్ ఇండియా సినిమాలలో ఆదిపురుష్ కూడా ఒకటి. బాలీవుడ్ దర్శకుడు ఓం రౌత్ తెరకెక్కిస్తున్న ఈ మాగ్నమ్ ఓపస్ మూవీపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలే ఉన్నాయి. రామాయణం ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో పేర్లు డిఫెరెంట్ గా ఉంటాయని, అలాగే ఆధునిక పద్ధతిలో కథ రూపొందుతోందని దర్శకుడు చెప్పుకొచ్చాడు. ఈ భారీ బ్జడెట్ డ్రామాలో యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్, కృతి సనన్, సన్నీ సింగ్, సైఫ్ అలీ ఖాన్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. రాఘవ రాముడిగా ప్రభాస్, జానకి పాత్రలో కృతి సనన్, లంకేష్ పాత్రలో సైఫ్ అలీఖాన్ నటిస్తున్నారు. ఈరోజు శ్రీరామ నవమి సందర్భంగా సినిమాలో నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల అవుతుందని ప్రభాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూశారు. కానీ వాళ్లకు నిరాశ తప్పలేదు. డైరెక్టర్ ఓం రౌత్ ఫ్యాన్ మేడ్ పోస్టర్లతో ఉన్న ఒక వీడియోను షేర్ చేస్తూ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఫస్ట్ లుక్ అయినా విడుదల అవుతుందేమో అని ఎదురు చూస్తున్న ప్రభాస్ అభిమానుల ఆశలను ఆవిరి చేస్తూ సినిమాతో సంబంధంలేని ఒక వీడియోతో సరిపెట్టేశారు దర్శకుడు. దీంతో శ్రీరాముడిపై సినిమా చేస్తూ శ్రీరామ నవమి రోజున ఎలాంటి అప్డేట్ ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు నెటిజన్లు. కాగా 'ఆదిపురుష్'ను భూషణ్ కుమార్ మరియు క్రిషన్ కుమార్, ఓం రౌత్, ప్రసాద్ సుతార్, రెట్రోఫిల్స్ రాజేష్ నాయర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇక 'ఆదిపురుష్'ను వరల్డ్‌వైడ్ గా 3డిలో 2023 జనవరి 12న విడుదల చేయనున్నారు.

## హరిహరవీరమల్లు నుంచి పోస్టర్ విడుదల



పవన్ కళ్యాణ్ ప్రస్తుతం వరుసగా సినిమాలను ఓకే చేస్తూ షూటింగ్‌లలో తీరిక లేకుండా గడుపుతున్నాడు. ప్రస్తుతం ఈయన నాలుగు సినిమాలను లైన్లో పెట్టాడు. వీటిలో 'హరిహర వీర మల్లు ఒకటి'. క్రిష్ జాగర్లమూడీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటుంది. శ్రీరామ నవమీ సందర్భంగా మేకర్స్ ఈ చిత్రం నుంచి పోస్టర్‌ను తాజాగా విడుదల చేశారు. తాజాగా విడుదలైన పోస్టర్‌లో పవన్ కళ్యాణ్ ఇంటెన్స్ లుక్‌తో ఆకట్టుకుంటున్నాడు. గతేడాది షూటింగ్ ప్రారంభించిన ఈ చిత్రం కరోనా కారణంగా ఆలస్యమవుతూ వచ్చింది. పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఏఎమ్ రత్నం, దయాకర్ రావు నిర్మిస్తున్నారు. పవన్ కళ్యాణ్‌కు జోడిగా నిధి అగర్వాల్, నర్గీస్ ఫక్రీలు కథానాయికలుగా నటిస్తున్నారు. ఎమ్.ఎమ్ కీరవాణి స్వరాలను సమకూరుస్తున్నాడు.

## కిరణ్ అబ్బవరం .. వినరో భాగ్యము విష్ణు కథ



విభిన్న మైన కథలను ఎంచుకునే నటులలో కిరణ్ అబ్బవరం ఒకడు. 'రాజావారు రాణిగారు' సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన కిరణ్ మొదటి సినిమాతో మంచి విజయం అందుకున్నాడు. తర్వాత వచ్చిన ఎస్ఆర్ కళ్యాణమండపం' కరోనా సెకండ్ వేవ్ తర్వాత హిట్టయిన మొదటి సినిమాగా రికార్డు సృష్టించింది. ఇక ఇటీవలే కిరణ్ సెబాస్టియన్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ చిత్రం మొదటిరోజు నుంచే డివైడ్ టాక్ తెచ్చుకుని ప్లాప్‌గా నిలిచింది. ప్రస్తుతం అతను నటిస్తున్న మూడు సినిమాలు సెట్స్ పైన ఉన్నాయి. అందులో 'వినరో భాగ్యము విష్ణు కథ' ఒకటి. మురళి కిషోర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటుంది. శ్రీరామనవమి సందర్భంగా ఈ చిత్ర ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. లేటెస్ట్‌గా విడుదలైన ఫస్ట్‌లుక్‌లో దేవస్థానం ముందు కిరణ్, చేతిలో సన్నాయి పట్టుకొని గంగిరెద్దు పక్కన నిల్చున్నట్లు పోస్టర్‌లో ఉంది. ఈ చిత్రాన్ని అల్లుఅరవింద్ సమర్పణలో జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌పై బన్నీవాసు నిర్మిస్తున్నాడు. 'నర్తనశాల' ఫేం కాశ్మీరా హీరోయిన్‌గా నటిస్తుంది. చైతన్య భరద్వాజ్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని ఇదే ఏడాది ద్వితీయార్థంలో విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారట. ఇక కిరణ్ వీటితో పాటుగా సమ్మతమే నేనే మీకు బాగా కావలినవాడిని సినిమాలను చేస్తున్నాడు. ఈ మూడు చిత్రాలు ఏకకాలంలో షూటింగ్‌లు జరుపుకుంటున్నాయి.

## 17న విడుదల కానున్న సైదులు

రంజిత్ నారాయణ్ కురుప్, ముస్కాన్ అరోరా హీరో హీరోయిన్లుగా నటించిన తాజా చిత్రం 'సైదులు'. కె.ఎమ్ ప్రొడక్షన్స్ పతాకంపై మరబత్తుల బ్రహ్మానందం నిర్మిస్తున్న ఈ చిత్రానికి బాబా పి.ఆర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఆయనకిది తొలి చిత్రం. 1980లో తెలంగాణ నేపథ్యంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా సినిమాను తెరకెక్కించామని మేకర్స్ వెల్లడించారు. హక్కుల కోసం, స్వేచ్ఛ కోసం ఒక ఊరి జనం చేసిన తిరుగుబాటు నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని తెలిపారు. సీనియర్ నటుడు బెనర్జీ ఓ కీలక పాత్రలో నటించడం సినిమాకు కలిసొచ్చిందని తెలిపారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ యూనిట్.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బీజీగా ఉన్నారు.మరోవైపు ప్రమోషన్స్‌ని కూడా స్టార్ట్ చేశారు. ఇందులో భాగంగా ఈ మూవీ ట్రైలర్‌ని ఏప్రిల్ 17న విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమానికి పలువురు ఫిలిం సెలబ్రిటీలు హాజరవుతారని చిత్ర యూనిట్ పేర్కొంది.




## బాలీవుడ్ ఎంట్రీకి తేజ



టాలీవుడ్‌లో దర్శకుడిగా తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు తేజ. 'జయం' దగ్గర్నుంచి 'నేనే రాజు నేనే మంత్రి' వరకు.. రూపొందించిన ప్రతి సినిమాలోనూ తనదైన మార్క్ ఉండేలా చూసుకున్నారు. ప్రస్తుతం రానా తమ్ముడు అభిరామ్‌ని హీరోగా పరిచయం చేస్తూ 'అహింస' అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. షూటింగ్ దాదాపు పూర్తయ్యింది. ఇప్పుడు తేజ బాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమయ్యారు. ఒకేసారి రెండు ప్రాజెక్టులు చేయడానికి కమిటయ్యారు. 'జఖ్మీ' అనే సినిమాతో పాటు, 'తస్కరి' అనే వెబ్ సిరీస్‌ని కూడా డైరెక్ట్ చేయబోతున్నారు తేజ. టైమ్ ఫిల్మ్స్, ఎన్.హెచ్. స్టూడియోస్, ట్రిప్లిక్స్ ఫిల్మ్స్ సంస్థలు వీటిని నిర్మించనున్నాయి. 'జఖ్మీ' కాశ్మీరీ బ్యాక్‌డ్రాప్‌లో సాగే సినిమా. ఇద్దరు హీరోలుంటారు. ఇక 'తస్కరి' 1980లో ముంబైలో జరిగిన రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా రూపొందుతుందని, ఈ రెండింటికీ సంబంధించిన నటీనటులు, టెక్నీషియన్ల వివరాల్ని త్వరలోనే ప్రకటిస్తామని నిర్మాతలు చెప్పారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com